విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
శుక్రవారం 15 మే 2026

# ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చలేని అధికారులు ఎందుకు..?

- మండల అభివృద్ధి అధికారుల సేవల అధ్వానం
- త్రాగునీరు అందక అల్లాడుతున్న గ్రామాలు
- ఉన్నత అధికారుల ఆశయాలకు తూట్లు



కూడేరు, మే 14 (అనంత ప్రభ)
కూడేరు మండల వ్యాప్తంగా వేసవి ఉష్ణోగ్రతలు వేడెక్కడంతో గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్యలు ఏర్పడుతున్నాయి. దాంతో త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్న జిల్లా ఉన్నతాధికారుల ఆశయాలు కాస్త నీరుగారి పోతున్నాయి. మండల అభివృద్ధి, పంచాయతీ ప్రత్యేక అధికారుల నిర్వాకంతో గ్రామాల్లో తీవ్ర త్రాగునీటి ఎద్దడి ఏర్పడుతోంది. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి అధికారుల జాడ కనిపించడం లేదు. దాంతో గ్రామాల్లో తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్ర రూపం దాలుస్తోంది. కాగా గ్రామాల్లో మాత్రం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కరువైంది. మండల అభివృద్ధి అధికారి కానీ, స్పెషల్ అధికారులు కానీ, ఆర్డబ్ల్యూ అధికారి కానీ, ప్రజలు తాగునీటి సమస్యలు అస్సలు వంట పట్టడం లేదు.కాగా మండల, గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికారుల సమన్వయ లోపం,వారి అసమర్థతను కప్పిగించుకునేందుకు రాజకీయాన్ని ఉసిగొల్పుతూ ఉన్నత స్థాయి అధికారులును సైతం భయభ్రాంతులకు గురి చేయడంతో....పనిచేయని మండల స్థాయి అభివృద్ధి అధికారులపై చర్యలకు తీసుకోవడానికి ఉన్నతాధికారులు వెనుకడుగు వేస్తున్నారు. దాంతో మండల అభివృద్ధి అధికారులకు రాజకీయ జోక్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు కాగా గతంలో అయితే ఆయా గ్రామ సర్పంచ్లు ఉండేవారు వారి ఆయా పంచాయతీల్లో గ్రామ ప్రజలకు సమృద్ధిగా త్రాగునీటి ని అందించి ప్రజల సమస్యను తీర్చేవారు. కానీ ఇప్పుడు ఆ పుణ్యకాలం కాస్త ముగేయడంతో ప్రజలకు త్రాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గ్రామపంచాయతీ అధికారులకు ప్రత్యేక అధికారులను నియమించినప్పటి నుండి అధికారుల మధ్య సమన్వయ లోపం తలెత్తడంతో పంచాయతీల్లో ప్రజల త్రాగునీరు కష్టాలు ప్రజల పాలిట శాపంగా మారాయి. దాంతో గ్రామ ప్రజలు తాగునీటి సమస్యలను ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అసలే ఎండాకాలం గ్రామాల్లో త్రాగునీరు సరిగా సరఫరా లేక ప్రజలు నాన్న అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో అయితే ఏకంగా తోటల్లో కి వెళ్లి త్రాగునీరు సేకరిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో పంచాయతీ బోర్ల చెడిపోయి ప్రధాన ట్యాంకులకు నీరు చేరడం లేదు . మరి ఇంత జరుగుతా ఉన్న అధికారులకు మాత్రం ఏదో ఒక గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని త్రాగునీటి ఎద్దడి ఎక్కడ లేనట్టుగా ఉన్నత అధికారులకు మెప్పుకోసం నివేదికను సమర్పించి చేతులు దులుపుకుంటున్నారే కానీ ప్రజల తాగునీటి సమస్యలు అస్సలు పట్టించుకోవడం లేదు. మండల అభివృద్ధి అధికారులు గ్రామపంచాయతీ అధికారుల సమన్వయం లోపం వల్లే ప్రజలు తాగునీటి సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గ్రామాల్లో నీటి వసతి పుష్కలంగా ఉన్నప్పటికీ పంచాయతీల్లో బోర్లు మరమ్మతులకు నోచుకోక ప్రజలకు త్రాగునీటి సరఫరా సమర్థవంతంగా చేయలేకపోయారని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రాజెక్టు వాటర్ స్కీంలో పనిచేస్తున్న కార్మికులకు గత కొన్ని నెలలుగా కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లించకపోవడంతో రిజర్వాయర్ నుంచి ఒక ఇంచు కూడా నీరు ముందుకు కదలడం లేదు. కనీసం గ్రామాల్లో స్పెషల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ బోర్లు నుండి అయినా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తారేమో అనుకుంటే స్పెషల్ అధికారుల నిర్లక్ష్యంతో పంచాయతీ సెక్రటరీల కు ఆడింది ఆటపాడింది పాటగా మారిపోయింది. దాంతో ప్రజలకు త్రాగునీటి కష్టాలు తీర్చే నాధుడే కరవయ్యారు. అయితే వీరందరికీ కృత్రిమ గ్రహణాలన్నీ వీడేలోపు వేసవి పుణ్యకాలం కాస్త గడిచిపోతుంది. అప్పుడు సంతోషంగా అధికారులు మరమ్మత్తుల పేరుతో బిల్లలు రూపంలో ప్రజాధనాన్ని దోచుకోవడానికి సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. గతంలో కూడా ప్రజాధనం దుర్వినియోగం అయిన పరిస్థితులు ఎన్నో చూసాం, మరి ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారులు ప్రత్యేక అధికారులు పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చాలని లేదంటే సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ప్రజలు హెచ్చరించారు.

# మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు స్పష్టమైన హామీ ఇస్తారా? లేక మళ్లీ ఖాళీ మాటలతోనే సరిపెడతారా?



అనంతపురం, మే 14 (అనంత ప్రభ)
అనంతపురం కరువు సీమగా పేరుగాంచిన రాయలసీమ ప్రాంతంలో విద్యార్థులు ఆర్థిక, మానసిక ఒత్తిడులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతుండటం అత్యంత ఆందోళనకరమని వైఎస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం పర్యటన కి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థులు సమస్యల గురించి నోరు మెదపాలని కోరారు

రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు వేల కోట్ల రూపాయలకు చేరుకోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. కళాశాల ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు చదువులు మధ్యలోనే నిలిపివేసే కూలీలకి వెళ్తున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.

ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయడం, పరీక్షలకు అనుమతించకపోవడం వంటి ఘటనలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకుని వెంటనే పెండింగ్ బకాయిలన్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. రాష్ట్రంలోని అనేక సంక్షేమ హాస్టళ్లలో తాగునీరు, పరిశుభ్రమైన ఆహారం, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కూడా లేక విద్యార్థులు దయనీయ పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని తెలిపారు.

రాయలసీమలో కరువు పరిస్థితులు, కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు, ఫీజుల భారం, నిరుద్యోగ భయం కారణంగా విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం అండగా నిలవాల్సింది పోయి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

ఎన్నికల ముందు విద్యా రంగ అభివృద్ధి, పేద విద్యార్థుల సంక్షేమం కోసం పెద్దఎత్తున హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలన్నీ విడుదల చేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# పుట్టపర్తి -- ధర్మవరం -- అనంతపురంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ విస్తృత పర్యటన



ధర్మవరం, మే 14 (అనంత ప్రభ)
రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ గారు మే 15 మరియు 16 తేదీల్లో పుట్టపర్తి, ధర్మవరం మరియు అనంతపురం ప్రాంతాల్లో విస్తృత పర్యటన నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పర్యటనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలు, సమీక్షా సమావేశాలు మరియు బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొననున్నట్లు వివరించింది. శుక్రవారం ఉదయం 10:00 గంటలకు పుట్టపర్తిలో ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్ ఢ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌కు నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొంటారు. ఈ ప్రాజెక్ట్ ప్రాంతీయ అభివృద్ధికి, సాంకేతిక రంగ ప్రోత్సాహానికి దోహదపడనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. తర్వాత సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తారు. అనంతరం సాయంత్రం 5:00 గంటలకు ధర్మవరం పట్టణంలోని సి ఎన్ బి ఫంక్షన్ హాల్ సమీపంలోని శివాలయం వద్ద ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నూతనంగా నిర్మించిన గృహాలను మంత్రి ప్రారంభిస్తారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ సౌకర్యాలు కల్పించడం జరుగుతోందని మంత్రి కార్యాలయం పేర్కొంది. అదేవిధంగా శనివారం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఏపి టిడ్కో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మంత్రి పాల్గొంటారు. గృహ నిర్మాణ ప్రాజెక్టుల పురోగతి, ప్రజలకు అందుతున్న సదుపాయాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు అనంతపురం జిల్లా, మన్నిల గ్రామంలోని శ్రీ కృష్ణ గార్డెన్స్‌లో నిర్వహించే బీజేపీ ప్రశిక్షణా కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో మంత్రి సత్య కుమార్ యాదవ్, అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ పథకాల పురోగతి మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది

# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం



ధర్మవరం, మే 14 (అనంత ప్రభ)
శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లిలోని ప్రముఖ ఆర్డీటీ (రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్) ఆసుపత్రిని గురువారం సాయంత్రం రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖామంత్రి నారా లోకేష్ సందర్శించనున్న సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. బత్తలపల్లిలోని ఆర్డీటీ ఆసుపత్రి రాష్ట్రంలోనే గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న సంస్థగా గుర్తింపు పొందిందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే సంస్థలను ప్రోత్సహించడం, ఆరోగ్య రంగ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, సాంకేతిక రంగాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి వేగంగా అడుగులు పడుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, యువ మోర్చా నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బోరు బావుల్లో నీళ్లు లేక ఎండిపోతున్న చీని, పండ్ల తోట రైతులు తక్షణమే ఆదుకోవాలి



శింగనమల, మే 14 (అనంత ప్రభ )
బోరు బావుల్లో నీళ్లు లేక ఎండిపోతున్న చీని, పండ్ల తోట రైతులు తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగనమల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ,జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి. చిన్నప్ప యాదవ్ , ఆధ్వర్యంలో సింగనమల మండలం నాగులగుడ్డం తాండా గ్రామంలో ఎండిపోయిన చీని చెట్ల రైతులు భాస్కర్ నాయక్, తిరుపాల్ నాయక్, నాగ ముని, పండ్లతోటలను పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,
సింగనమల తాడిపత్రి నియోజకవర్గ ప్రాంతాల్లోనే దాదాపుగా ముప్పై గ్రామాలలో 2000 ఎకరాల్లో చేతికొచ్చిన చీని పంట నిట్ట నిలువుగా ఎండిపోయినది అంటే జిల్లా వ్యాప్తంగా పండ్ల తోట రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఒకసారి పాలకులు అధికారుల వ్యవస్థ ఆలోచన చేయండి కానీచాలామంది రైతులు ఆశతో ప్రైవేట్ ట్యాంకర్లు ద్వారా నీటిని వేలాది రూపాయలు ఖర్చుపెట్టి తెప్పించుకుని రక్షక తడులు అందిస్తున్న కూడా చెట్లు ఏమాత్రం బ్రతికే పరిస్థితి లేదు ఇంత జరుగుతున్న ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించిన పాపాన పోలేదు. చాలామంది రైతులు జిల్లా వ్యాప్తంగా మా బోరుబావులు ఎండిపోతున్నాయి మమ్మల్ని ఆదుకోవాలని జిల్లా అధికారులకి అర్జీలు ఇచ్చుకున్న ఫలితం మాత్రం శూన్యం కనీసం ఉద్యాన శాఖ అధికారులకు క్షేత్రస్థాయిలో ఇప్పటికైనా పరిశీలించి జిల్లా వ్యాప్తంగా ఏఏ పంటలు ఎండిపోతున్నాయి ఎన్ని బోరు బావులు ఎండిపోతున్నాయి వాటి నివేదికన జిల్లా స్థాయికి అధికారులకు అందించి వాటికి పంట నష్ట పరిహారం మరియు రక్షకతడులు అందించడానికి ప్రణాళికలను రూపొందించాలి ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పండ్ల తోట రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలు శరణ్యమని రైతులు వాపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చీని పండ్ల తోట రైతులకు నష్టపరిహారం అందించాలి ట్యాంకర్ల ద్వారా ఉచితంగా రక్షకతడులుఅందించి చీని పండ్లతోట రైతులను కాపాడాలి జలసిరి ద్వారా ఉచితంగా బోర్లు వేయాలి పండించిన పంటలకు మీరు ప్రకటించిన మద్దతు ధరలతో ప్రభుత్వం కొనుగోలు చేయాలి అరకొరగా పండిన చీని రైతులను మార్కెట్లో దళారులు వ్యాపారులకు ముక్కె సరైన ధర లేక నష్టపోతున్నారు అందుకోసం కోల్డ్ స్టోరేజ్ లో ఏర్పాటు చేయాలి సకాలంలో బిందు తుంపర్ సేద్య పరికరాలు రైతులు అందించాలి స్వామినాథన్ కమిటీ సిఫార్సులు మేరకు మద్దతు రైతులు అందించి ప్రభుత్వమే అన్ని రకాల పంటలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి మరి ముఖ్యంగా చిని పండ్ల తోటల రైతుల సమస్యల పైన పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని ఈనెల 18 వ తారీకు సోమ వారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఉంటుంది జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలు రైతులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రైతు సంఘం ద్వారా పిలుపునివ్వడమైనది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునుస్వామి, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# మహిళలు,చిన్నారుల రక్షణ పై అవగాహన సదస్సు



యాడికి, మే 14 (అనంత ప్రభ)
మహిళలు,చిన్నారులపై జరుగుతున్న నేరాల నివారణకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని యాడికి సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం యాడికి మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ మండపంలో మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు, చిన్నారులపై వివిధ రూపాల్లో నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి మహిళ తన భద్రతపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని, డయల్ 100,112 సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక సమస్యల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న శక్తి యాప్, చట్టాలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పిస్తూ మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి వెంకటేశ్వర్లు మహిళా పిఎస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయ కుమారి, ఏపీఎం చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది, మహిళలు, పాల్గొన్నారు

AP 4PG 15- 5- 2026 FRIDAYqxp_Layout 1 15-05-2026 05:38 AM Page 2



## ప్రజలకు ఫీవర్ సర్వే, పరిశుభ్రత, హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన



యాడికి, మే 14 (అనంత ప్రభ)
జిల్లా మలేరియా అధికారి డి. ఓబుల్ ఆదేశాల మేరకు, యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు యాడికి నాలుగో సచివాలయములో ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అలాగే ప్రతి శుక్రవారం పాటించాల్సిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. ఇంటి ముందు ఉన్న మురికి కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా ఎన్‌సీడీ ఫోర్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల ఆడపిల్లలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ వ్యాక్సిన్ ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగో సచివాలయ సిబ్బంది విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు మరియమ్మ, సారమ్మ, సరోజమ్మ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఆర్‌జేసీ 2026లో విజన్ విద్యార్థుల విజయపరంపర



యాడికి, మే 14 (అనంత ప్రభ)
ఏపీఆర్‌జేసీ 2026 ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షల్లో యాడికి మండల కేంద్రములోని విజన్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయ పరంపర కొనసాగించారు. మొత్తం 26 మంది విద్యార్థులు ఉచిత ఉన్నత ఇంటర్మీడియట్ విద్యకు ఎంపిక కావడం విజన్ విద్యా సంస్థకు గర్వకారణమైంది. మొదటి దశ కౌన్సెలింగ్‌కు ఎంపికైన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను నిరూపించారు.
150 మార్కులకు గాను 120 మార్కులతో వి. భరత్ నందన్, వి జమీల్ ఖదీర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే ఏ స్వరూప్ తేజ 109, టి చిత్ర వర్షిణి 107, వి రామ్ చరణ్ 106, సీ తనుజ 106, సి లోహిత్ 105, బలభద్ర నేహా 103 మార్కులు సాధించారు. మాయకుంట్ల ప్రియాంక 96, కే భవిత 93, టీ తరణి 93, బి శరన్ సాయి 91, కే జ్యోతి 87, టీ కౌశిక్ 87, టీ మణికంఠ 85, వై హరివల్లి 85, ఎం జస్మిత 81, కే హారిక 79, జి సంతోష్ కుమార్ 79, డి ఇస్మాయిల్ 77, వై చరణ్ 75, డి మహమ్మద్ సోహైయల్ 75, ఎస్ మహమ్మద్ అఫీజ్ 71, ఏ షాహిద్ హుస్సేన్ 70, పి నిర్మల్ విష్ణు 70, ఎం మహమ్మద్ ఫైజాన్ 61, డి. శామీర్ భాష 54 మార్కులు సాధించి కౌన్సెలింగ్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల ప్రతిభపై హర్షం వ్యక్తం చేసింది. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

## హౌస్ ఎన్రోల్మెంట్‌ను గడువులోగా పూర్తి చేయాలి

యాడికి, మే 14 (అనంత ప్రభ)
పెద్దవడుగూరు మండలం రావులుడికి సచివాలయంలో హౌస్ ఎన్రోల్మెంట్ ప్రక్రియపై మండల తహసీల్దార్ ఉషారాణి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యూరేటర్లకు పలు సూచనలు చేస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా హౌస్ ఎన్రోల్మెంట్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హౌస్ ఎన్రోల్మెంట్ ప్రక్రియలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలు



కూడేరు, మే 14 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కడగరకుంట గ్రామంలో గురువారం రోజున రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలను స్థానిక తేదేప నాయకులు విశ్వనాథ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా పాల్గొని పెద్ద ఎత్తున బాణా సంచాలను కాల్చి...కేకు ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తెదేపా నాయకులు విశ్వనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని విశ్వనాథ్ ఆకాంక్షించారు.

## పలికిన కళ్యాణదుర్గం టీడీపీ నాయకులు, టీడీపీ శ్రేణులు



కళ్యాణదుర్గం, మే 14 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ నాయకులు, కార్యకర్తల సమావేశం కోసం విచ్చేసిన టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారికి అనంతపురం ప్రజలకు అనేక సేవలు చేస్తున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్సి ఆర్ఏ రెన్యూవల్ చేయించడంలో కీలక భూమిక పోషించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్డీటీ సేవలు పొందిన వారు బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రి వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ మంత్రి నారా లోకేష్ గారికి ఘన స్వాగతం పలకగా, ప్లకార్డులను మంత్రివర్యులు నారా లోకేష్ గారు ఆసక్తిగా తిలకించారు ..

## యాడికిలో ఘనంగా ఆర్యవైశ్య సంఘ కమిటీల ప్రమాణ స్వీకారం



యాడికి, మే 14 (అనంత ప్రభ)
యాడికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలకు ఒకసారి ఏర్పాటు చేసే ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని యాడికి లోని శ్రీ వాసవి దేవిశెట్టి కళ్యాణమండపం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాదంశెట్టి, గంగవరం, రవ్వ, భూపాల, తొమ్మండ్రు, మంచికంటి కుటుంబాలతో పాటు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు. తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ భూమా నాగరాగిణి, అనంతపురం, తాడిపత్రి, పెద్ద వడుగూరు ప్రాంతాల కమిటీ సభ్యులు హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా బంగారు బాల (బలరామయ్య), కార్యదర్శిగా గంగవరం పవర్ కుమార్ (ఆదిత్య పవన్), ట్రెజరర్ గా భూపాలం సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. యువజన సంఘము అధ్యక్షుడిగా జీఎస్టీ రవి కేదార్, ఆర్యవైశ్య మహిళా సంఘ అధ్యక్షురాలిగా లావణ్య, గౌరవ అధ్యక్షురాలిగా దేవిశెట్టి అనురాధ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులకు శాలువాలు, పూలమాలలు, బహుమతులతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుడు బంగారు బాల, కార్యదర్శిగా ఆదిత్య పవన్ తదితరులను మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, టిడిపి మండల కన్వీనర్ దడియాల ఆది మరియు గ్రామ పెద్దలు పలువురు మిత్రులు ఘనంగా సన్మానించారు. దాదాపు 500 మందికి పైగా హాజరైన సభ్యులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమం ఆర్యవైశ్య సంఘ ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీకి సంబంధించిన భూముల విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టాలి. సిపిఎం




కదిరి, మే 14 (అనంత ప్రభ)
శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో కదిరి పట్టణం, సైదాపురం గ్రామంలో సర్వే నెంబర్: 38-1 మరియు 38-5లో విస్తీర్ణం: 1-66 సెంట్ల భూమిని సొసైటీ యాజమాన్యం మున్సిపల్ శాఖ నుండి అక్రమ అనుమతులు పొంది ఫ్లాట్లు వేసి అమ్మే ప్రయత్నం జరుగుతోంది.
విద్యా సంస్థల పేరుతో తీసుకున్న భూములను వ్యక్తిగత క్రయ, విక్రయాల జరపడం సొసైటీ ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి పూనుకోవడం, ప్రభుత్వాన్ని మోసం చేయడం అవుతుంది. సొసైటీ పేరుతో ఉన్న భూములకు విలువ పెరగడంతో సొసైటీ వ్యవస్థాపకుడు, అధికార పార్టీ ప్రముఖ నేత తన రాజకీయ పలుకుబడిని, అధికారాన్ని ఉపయోగించి మున్సిపల్ శాఖ నుండి పొందిన అనుమతులపై విచారణ జరపాలని కోరుతున్నాము.
కదిరి ప్రాంతంలో భూముల విలువ పెరగడంతో అనేక మంది తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని భూ కబ్జాలకు పాల్పడటం, ప్రజలను మోసం చేయడం నిత్యకృత్యమైంది.
ఈ విషయాలను తమరి ద్వారా గౌరవ జిల్లా కలెక్టరు వారికి, రాష్ట్ర భూ పరిపాలన శాఖ వారికి, ప్రభుత్వానికి తెలపాలని కోరుతున్నాము
ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జివిఎల్ నరసింహులు నాయకులు జగన్మోహన్, బాబ్ జాన్, ముస్తాక్, రామ్మోహన్, శాంతిభాయి, సుధాకర్ రెడ్డి, నారాయణ, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై దృష్టి పెట్టాలి.. లేకపోతే రాజీనామా చేయాలి: వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు



ఆదోని, మే 14 (అనంత ప్రభ )
ఈరోజు పత్రికా సమావేశంలో ఆదోని వైఎస్సార్సీపీ పార్టీ పట్టణ అధ్యక్షులు బి.దేవా మాట్లాడుతూ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన పొదుపు సంఘాల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. జగనన్న కాలనీ భూముల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో 178 ఎకరాల భూమిని ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి ఎకరాకు రూ. 13 లక్షల 50 వేల చొప్పున మొత్తం రూ. 24 కోట్ల 30 లక్షలకు కొనుగోలు చేసిందని తెలిపారు. అలాంటప్పుడు రూ. 128 కోట్ల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు. ఆర్టీఐ ద్వారా ఎవరైనా పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి భూములు కొనుగోలు చేసినప్పుడు సాయి ప్రసాద్ రెడ్డికి ఎలా సంబంధం ఉంటుందో ప్రజలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల నుంచి అగ్రిమెంట్లు రాసుకున్నారని ఆరోపిస్తే ఒక్కరినైనా నిరూపించాలని సవాల్ విసిరారు. మరోవైపు కూటమి నేతలే ఎమ్మెల్యేపై డబ్బులు డిమాండ్ చేశారని మీడియా ముందు ఆరోపించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అనుచరులపై భూముల కబ్జాలు, దొంగ రిజిస్ట్రేషన్ల ఆరోపణలు ఉన్నాయని విమర్శించారు. గత రెండేళ్లలో ఆదోని అభివృద్ధికి ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. అభివృద్ధి చేసే సామర్థ్యం లేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ప్రజల తీర్పు కోరాలని సవాల్ చేశారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు, దొంగతనాలు, గలాటాలు పెరుగుతున్నా ఎమ్మెల్యే స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇకనైనా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ఆదోని అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని హెచ్చరించారు.

## ఆదోనిలో ఫ్యాక్షన్ సంస్కృతిపై నూర్ అహ్మద్ ఆందోళన
## కూటమి నేతలు మేలుకోకపోతే ఆదోని ఫ్యాక్షన్ జోన్‌గా మారే ప్రమాదం




ఆదోని, మే 14 (అనంత ప్రభ )
ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వ్యవస్థలపై పూర్తి స్థాయిలో పట్టు సాధించకపోవడం, కూటమి నాయకులు పార్టీ కార్యకర్తలు మరియు పరిపాలనపై సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల గ్రామాల్లో తగాదాలు, దాడులు, కొట్లాటలు పెరుగుతున్నాయని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి ఆలూరు నూర్ అహ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రోజుల్లో ఆదోని నియోజకవర్గం ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వైసీపీ నుంచి బీజేపీలో చేరుతున్న కొందరు నాయకులు, ఎమ్మెల్యే పార్థసారథి గారి గెలుపు కోసం పనిచేసిన టిడిపి కార్యకర్తలు మరియు నాయకులపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గ్రామాలతో పాటు పట్టణంలోని కొన్ని వార్డులు కూడా ఫ్యాక్షన్ ప్రభావానికి లోనయ్యే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, కూటమి నాయకులు కలిసి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ శాంతి వాతావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీలో చేరే వ్యక్తులకు ముందుగా కూటమి పార్టీలతో సమన్వయంగా ఉండాలని కౌన్సెలింగ్ ఇచ్చి అనంతరం పార్టీలో చేర్చుకోవాలని సూచించారు. ఆదోనిలో పెరుగుతున్న దాడుల సంస్కృతి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి ఎంహెచ్‌పీఎస్ తరఫున తీసుకెళ్తున్నామని తెలిపారు. వివిధ పార్టీల కార్యకర్తలు ప్రాణాల విలువను గుర్తించి శాంతియుత జీవన విధానాన్ని అనుసరించాలని, దాడులు--ప్రతిదాడులకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. భద్రత సమస్యలు లేదా ప్రాణహాని భయం ఉన్నవారు పోలీసులకు, ఉన్నతాధికారులకు, మీడియాకు ఫిర్యాదు చేసి న్యాయం పొందాలని, ప్రజాసంఘాల నాయకులుగా తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దాడులు, ప్రతిదాడుల వల్ల కుటుంబాలు నష్టపోయి పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా హక్కులు సాధించుకోవాలని ఆదోని నియోజకవర్గ ప్రజలకు నూర్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఆదోని నియోజకవర్గంలో శాంతియుత పరిస్థితులు కొనసాగాలని ఆకాంక్షించారు

## ఎల్-నీనో కారణంగా వర్ష భావ పరిస్థితులపై రైతులకు అవగాహన




కూడేరు, మే 14 (అనంత ప్రభ)
కూడేరు మండలం గోటుకూరు గ్రామంలో గురువారం రోజున రైతులకు ఎల్-నీనో ప్రభావంతో వచ్చే వర్షాభావ పరిస్థితులపై వ్యవసాయ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాఫ్ మూన్ మోడల్, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్, అగ్రి టు హార్టి కార్యక్రమాలపై వివరించారు.
హాఫ్ మూన్ మోడల్ ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. ఫామ్ మెకానైజేషన్ పథకం కింద రైతులకు 40%, మహిళా రైతులకు 50% సబ్సిడీతో పరికరాలు అందిస్తామని చెప్పారు. అలాగే ఆర్గానిక్ ఫార్మింగ్ మరియు ఏపీ సీ ఎన్ ఫ్ విధానాల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## పెమ్మక చెన్నకేశవరెడ్డి గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి




ఆత్మకూరు, మే 14 (అనంత ప్రభ)
పామిడి మండల కేంద్రానికి చెందిన పెమ్మక చెన్నకేశవరెడ్డి నూతన గృహ ప్రవేశానికి గురువారం రోజున రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరై పెమ్మక చెన్నకేశవరెడ్డి కుటుంబ సభ్యుల ఆశీర్వదించారు

## రాయలసీమకు పరిశ్రమల శుభవార్త.. చంద్రబాబు, లోకేష్‌కు ఫక్రుద్దీన్ కృతజ్ఞతలు



ఆదోని, మే 14 (అనంత ప్రభ )
ఏపీ రాష్ట్రంలో మంచి పాలన కొనసాగుతుండటం యావత్ రాష్ట్ర ప్రజలు గర్వపడే విషయమని టీడీపీ ఏపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి గడ్డా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. గురువారం ఆదోనిలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి నగరంలో రూ. 2,508 కోట్ల పెట్టుబడితో రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్ కంపెనీ ఏర్పాటుకు ముందుకు రావడం రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఈ పరిశ్రమ ద్వారా దాదాపు మూడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ యువతకు ఇది సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయమని కొనియాడారు. రాయలసీమ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న నాయకత్వానికి ప్రజలు అండగా నిలవాలని ఫక్రుద్దీన్ పిలుపునిచ్చారు.

## విద్యార్థుల ప్రతిభకు పట్టం: 16న 'ఇన్ఫినిటీ' పురస్కారాల ప్రదానం



అనంతపురం , మే 14 (అనంత ప్రభ)
సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ గారు మరో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యారంగంలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ నెల 16వ తేదీ (శనివారం) నాడు భారీ స్థాయిలో 'ప్రతిభా పురస్కారాల' వేడుకను నిర్వహించనుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ప్రసాద్ బాబు గారిని ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ గారు మరియు ట్రస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. గురువారం ఆయన కార్యాలయంలో డీఈఓను కలిసిన సభ్యులు, ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు.

కార్యక్రమ వివరాలు :
వేదిక : శ్రీ వాసవి కల్యాణ మండపం
తేదీ: 16వ తేదీ, శనివారం
విశేషం : విద్యార్థులకు సన్మానం మరియు జ్ఞాపికల ప్రదానం
ప్రోత్సాహమే లక్ష్యం :

ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ.. "ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ చదువులో రాణిస్తున్న విద్యార్థులను గుర్తించి, వారికి సరైన గుర్తింపు ఇవ్వడమే మా లక్ష్యం. ఈ పురస్కారాలు వారి భవిష్యత్తుకు చిన్నపాటి ఊతాన్నిస్తాయని నమ్ముతున్నాం," అని పేర్కొన్నారు.
అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని, ట్రస్ట్ సభ్యుల కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు, విద్యావేత్తలు మరియు విద్యార్థి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు







# దయాబెటిస్ ఉందా? అయితే పచ్చి మామిడిని తినడం ప్రారంభించండి



వేసవి వచ్చిందంటే మార్కెట్లో మామిడికాయలు, మామిడి పండ్లు సందడి చేస్తాయి. భారతదేశంలో ప్రజలు అత్యంతగా ఇష్టపడే పండ్లలో మామిడి పండ్లు కూడా ఒకటి. దీనిలో విటమిన్లు, మినరల్స్ డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఆరోగ్యానికి చాలా మంచిది. మండుతున్న వేసవి తాపాన్ని తట్టుకోవడానికి ఈ పోషకాలన్నీ అవసరం. ఎక్కువ మంది మామిడి పండ్లను తినడానికి ఆసక్తి చూపిస్తారు కానీ, పచ్చి మామిడికాయను తినడానికి ఇష్టపడరు. కానీ పచ్చిమామిడిని తినడం కూడా చాలా అవసరం. ఇది శరీరానికి శీతలీకరణాన్ని అందిస్తుంది. వేడి నుంచి తట్టుకునే శక్తిని ఇస్తుంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ముందుంటుంది. వేసవిలో వచ్చే వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడడానికి శరీరానికి శక్తిని ఇస్తుంది. పచ్చి మామిడికాయలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు పెరుగుతామనే భయం అవసరం లేదు.

దయాబెటిస్ ఉంటే...
మధుమేహంతో బాధపడే రోగులు సీజనల్‌గా దొరికే పచ్చి మామిడికాయల్ని తినడం చాలా అవసరం. దీన్ని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా డయాబెటిస్ రోగం అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలోనూ, తగ్గించడంలోనూ పచ్చి మామిడికాయ చాలా సహకరిస్తాయి. కాబట్టి వేసవిలో ప్రతిరోజూ పచ్చిమామిడి ముక్కలను తినడం అవసరం.

పచ్చిమామిడి కాయలు తినడం వల్ల మనకు కావాల్సిన రోజువారి విటమిన్ %ూ%లో 10 శాతం ఇది అందిస్తుంది. ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు ఇది చాలా అవసరం. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. మామిడిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇది రక్తప్రసరణ సవ్యంగా జరగడానికి అవసరం. రక్తప్రసరణ సవ్యంగా జరగడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది. ఈ పోషకాలు రక్తనాళాలు విశ్రాంతి తీసుకోవడానికి కూడా సహాయపడతాయి. అధిక రక్తపోటు రాకుండా అడ్డుకుంటాయి. తక్కువ రక్తపోటు ఉ ఒడటం వల్ల గుండెకు మంచిది. ఈ పచ్చి మామిడికాయలో మాంగిఫెరిన్ అని యాక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండెకు ఎంతో మేలు చేస్తుంది.

పచ్చి మామిడికాయలో ఒత్తిడిని తగ్గించే పాలీఫెనాల్స్ ఉంటాయి. ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. పచ్చి మామిడికాయ తినడం వల్ల లుకేమియా, పెద్ద పేగు, ఊపిరితిత్తులు, ప్రొస్టేట్, రొమ్ము వంటి క్యాన్సర్లు రాకుండా ఇది అడ్డుకుంటుంది. పచ్చి మామిడి కాయని ఈ రోజు నుంచే తినడం అలవాటు చేసుకోండి.

# వేసవిలో ఎటువంటి రోగాన్నైనా తగ్గించే అద్భుతమైన హోమ్ రెమిడీస్ చూడండి

వేసవిలో శరీరం అనేక సవాళ్ళని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత, డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి అనేక రకాల సమస్యలకు దారితీస్తుంది. వడదెబ్బ, వేడి దద్దుర్లు సాధారణ సమస్యలు. వీటికి తోడు శ్వాసకోశ సమస్యలు తీవ్రమవుతాయి. వేసవి కారణంగా చెమట రూపంలో సోడియం, పొటాషియం వంటి అవసరమైన పోషకాలు క్షీణించిపోతాయి. ఈ సమస్యలను ఎదుర్కోవడానికి హైడ్రేట్ గా ఉ ఒడటం, కాటన్ వస్త్రాలు ధరించడం, పీక్ అవర్స్ లో ఎండకు దూరంగా ఉండటం వంటి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువ మంది ఈ టైమ్ లో జీర్ణక్రియ, చర్మం సమస్యలు, కాలానుగుణ ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ బారిన పడుతూ ఉంటారు. వాటిని ఎదుర్కోవాలంటే సమతుల్య ఆహారం తీసుకోవాలి. అటువంటి సమస్యలను పరిష్కరించగలిగే వంటింటి చిట్కాలు మీ కోసం..

అసిడిటీ కోసం లవంగం

అసిడిటీ సమస్య ఉన్నప్పుడల్లా ఒక లవంగం ముక్కని తీసుకుని చప్పరించండి. లవంగంలో ఉండే సహజ నూనె వల్ల అసిడిటీ సమస్యని తగ్గించడంలో సహాయపడుతుంది.

దగ్గు తగ్గించేందుకు ఖర్జూరాలు

పొడి దగ్గుతో బాధపడుతుంటే మీరు రెమిడీని ప్రయత్నించవచ్చు. 6 ఖర్జూరాలు తీసుకుని అర లీటరు పాలలో 25 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించాలి. పాలు బాగా మరిగిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి కనీసం మూడు సార్లు తీసుకుంటే మంచిది.

మైగ్రేన్ కోసం యాపిల్

రోజుకొక యాపిల్ తింటే డాక్టర్ కి దూరంగా ఉండవచ్చని అందరూ చెప్తుంటారు. మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో యాపిల్ సహాయపడుతుంది. అయితే దీన్ని ఖాళీ కడుపుతో మాత్రమే తినాలి.

మొటిమలు తగ్గించే దోసకాయ

దోసకాయలో నీరు సమృద్ధిగా ఉంటుంది. ఖనిజాలు, విటమిన్లతో లోడ్ చేయబడి ఉంటాయి. ఇది చర్మానికి మేలు చేస్తుంది. తురిమిన దోసకాయని మెడ, మొహం, కళ్ళపై అప్లై చేసుకోవచ్చు. ఇది మొటిమలు, బ్లాక్ హెడ్స్ ని తొలగించడంలో సహాయపడుతుంది.

దగ్గుకి తులసి
అధిక వేడి కారణంగా చాలా మందికి వేసవిలో వేడి జలుబు చేస్తుంది. దీన్ని తగ్గించుకునేందుకు తులసి చక్కని హోమ్ రెమిడీ. వెల్లుల్లి రసం, తేనె సమాన పరిమాణంలో తీసుకుని అందులో తులసి రసాన్ని కలపాలి. ఈ మిశ్రమాన్ని రోజుకి మూడు సార్లు తీసుకుంటే దగ్గుని తగ్గిస్తుంది.

అల్సర్ కి తులసి ఆకులు
తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో ఎన్నో సంవత్సరాలుగా ఉ పయోగిస్తున్నారు. ఇందులో యాంటాసిడ్ గుణాలు ఉన్నాయి. రోజుకి కొన్ని తులసి ఆకులు నమిలి మింగితే మంచిది. గ్యాస్ ఉబ్బరం, కడుపులో మంట, అల్సర్లు ఏర్పడకుండా నిరోధించేందుకు సహాయపడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడంలో దోహదపడుతుంది.



# తేనెలో ఇవి కలిపి రాస్తే నల్ల మచ్చలు మాయం అవుతాయ్..!



తేనెలో అందరికీ అందుబాటులో ఉండేదే. దీనిలో ఔషధ గుణాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం, విటమిన్ సి, బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. తేనె ఆరోగ్యాన్ని రక్షంచడానికే కాదు.. సౌందర్య సంరక్షణకు సహాయపడుతుంది. తేనెలోని యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు.. చర్మ సంరక్షణకు మేలు చేస్తాయి. సూర్యరశ్మి, హార్మోన్ల మార్పుల, వృద్ధాప్యం కారణంగా.. చాలా మంది మహిళలు డార్క్ స్పాట్స్‌తో బాధపడుతుంటూ ఉంటారు. తేనె నల్ల మచ్చలను తేలికపరచి.. చర్మం రంగుతో సమం చేయడానికి సహాయపడుతుంది. మీరు నల్ల మచ్చలతో బాధపడుతుంటే.. ఈ ఐదు ఫేస్ మాస్క్ మీకు సహాయపడతాయి.

తేనె, నిమ్మరసం ఫేస్ మాస్క్..
ని మ్మరసం వంటి నేచురల్ స్కిన్ లైట్నర్స్ చర్మంపై డార్క్ స్పాట్స్‌ను తగ్గించడంలో సహాయపడుంది. ఈ ఫేస్ మాస్క్‌ను తయారు చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ ఫ్రెష్ లెమన్ జ్యూస్ మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసిన తర్వాత.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

తేనె, పసుపు ఫేస్ మాస్క్..
పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు మంటను తగ్గిస్తాయి, చర్మ సమస్యలను నయం చేస్తాయి. ఈ ఫేస్ మాస్క్ చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెకు చిటికెడు పసుపు పొడి కలిపి మిశ్రమాన్ని తయారు చేయండి. ఆ తర్వాత ముఖానికి అప్లై చేసి.. 10 – 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ముఖంపై నల్లటి మచ్చలు తొలగుతాయి.

తేనె, దాల్చిన చెక్క ఫేస్ మాస్క్..
దాల్చినచెక్కలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. మొటిమలతో బాధపడేవారికి దాల్చిన మంచి మెడిసిన్ అనొచ్చు. అంతేకాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరచి.. డార్క్ స్పాట్స్‌ను తగ్గిస్తుంది. ఈ ఫేస్ మాస్క్ తయార చేయడానికి ఒక టేబుల్ స్పూన్ తేనెలో చిటికెడు దాల్చిన చెక్క పొడి వేసి.. మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. మంచి రిజలట్స్ కోసం వారానికి రెండు సార్లు అప్లై చేయండి.

తేనె, బొప్పాయి ఫేస్ మాస్క్..
బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి, డార్క్ స్పాట్స్ రూపాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. పండిన బొప్పాయి గుజ్జు ఒక టేబుల్ స్పూన్ తీసుకుని, దానిలో తేనె కలిపి మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోండి. ఈ మిశ్మాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 – 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. మంచి రిజల్ట్స్ కోసం.. వారానికి ఒక సారి ఈ మాస్క్ అప్లై చేసుకోండి.

తేనె, కలబంద ఫేస్ మాస్క్..
కలబందలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు డార్క్ స్పాట్స్‌తో సంబంధం ఉన్న ఎరుపు, మంటను తగ్గిస్తాయి. దీనిలో చర్మానికి పోషణ ఇచ్చే.. విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఒక టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ కలబంద గుజ్జు మిక్స్ చేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. డార్క్ స్పాట్స్ మాయం అవుతాయి.

# ఆరుబయట నిద్రపోతే ఎన్ని ప్రయోజనాలో తెలుసా? డోన్ట్ మిస్!



ఆరు బయట నిద్రపోవడం చాలామందికి ఇష్టం. ఎంత మంచి జ్ఞాపకమో అంటూ ఫ్లాష్ బ్యాక్ కి వెళ్లిపోతారు కూడా. అప్పట్లో వే–ంము అని కథలుగా చెప్పే నడివయస్కులు మీకూ తెలిసే ఉంటారు. ఇప్పుడంటే అంతా ఏసి రూములకు అలవాటయ్యారు. కానీ ఇది వరకు వేసవి వచ్చిందంటే అందరూ ఆరుబయటో, డాబామీదో పడుకునేవారు. నీలాకాశం చూస్తూ నిద్రపోయే అదృష్టం ఈ జెనరేషన్ జనాలకు లేదు మరి. అప్పుడు ఉక్కపోత భరించలేక ఆరుబయట పడుకునే వారు. కానీ అదే ఆరోగ్యానికి మంచిదని కొత్తగా అధ్యయనాలు జరిపి రుజువులు చూపుతున్నారు శాస్త్రవేత్తలు.

ఏ సంఘటన బాధించి డిప్రెషన్ వచ్చేసినా కాసేపలా బయట పడుకుని ఆకాశం వంక చూడమని చెబుతున్నారు మానసిక నిపుణులు. అలా ఆరుబయట గడపడం మనసుకు ఉల్లాసం, శరీరానికి ఆరోగ్యం ఇస్తుందట. ఈ అపార్టుమెంటుల్లో ఆరు బయటకెక్కడికి వెళ్లేదీ అనకండి. సరదాగా అప్పుడప్పుడు కాంపింగులకైనా వెళ్లాలని సలహా ఇస్తున్నారు ఎక్స్ పర్ట్స్.

ఆరుబయట నిద్రపోతే సర్కాడియన్ రిథమ్ సమయం రెండు గంటలు వెనక్కి వెళ్లిందని ఈ మధ్యే జరిపిన ఒక అధ్యయనం ద్వారా నిరూపితమైందట. అంటే మీరు రెండు గంటల ముందుగానే నిద్ర లేచేస్తారన్న మాట. సర్కాడియన్ రీసెట్ అనేది శరీరం అలవాటు పడిన నిద్రా చక్రాన్ని మార్చడమని అర్థం. ఈ సర్కాడియన్ రిథమ్ మీద కాంతి, ఉష్ణోగ్రత వంటి రకరకాల కారణాలు ప్రభావం చూపుతాయి.

ప్రస్తుతం మన చుట్టూ పరిసరాల్లో అంతులేనంత ఆర్టిఫిషియల్ లైట్ ఉంది. ఆరుబయట సమయం గడపడం అంటే ఈ ఆర్టిఫిషియల్ లైట్ కి దూరంగా ఉండడం అని అర్థం. ఇంట్లో బెడ్ రూమ్ లో ఒక్కరే పడుకుంటారు. లేదా ఇద్దరుంటారు. అందులో ఒకరు నిద్ర పోవడమో లేక ఎవరి ఫోన్లు వారు చూస్తుండటమో చేస్తుంటారు. ఇలా కాకుండా ఆరుబయట బృందంగా అప్పుడప్పుడు పడుకుంటే కబుర్లలో సమయం గడుస్తుంది. తెలియకుండానే కన్నుమలిగి ప్రయత్నం లేకుండానే నిద్ర పట్టేస్తుంది. ఇది మనస్సు, శరీరం రెండూ రెజువనేట్ అయ్యేందుకు ఒక మంచి అవకాశమని అధ్యయనాలు చెబుతున్నాయి.

ఒత్తిడి లేని జీవితాలు ఈ రోజుల్లో అంత సులభం కాదు. రోజులో దాదాపుగా 8,10 గంటల పాటు తీవ్రమైన ఒత్తిడిలోనే సగం జనాభా బతికేస్తున్నారు. ఇది నాడీవ్యవస్థ మీద, మెదడు పనితీరు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపుతోంది. అనుక్షణం ఏదో ఒక యంత్ర శబ్ధంలోనే సమయం గడుపుతున్నాం మనం. అలాకాకుండా ప్రకృతిలోని సహజమైన శబ్దాల నడుమ, బహిరంగ ప్రదేశాల్లో గడిపినపుడు మన శరీరంలో కార్టిసాల్ స్థాయి గణనీయంగా తగ్గడాన్ని గమనించారట. జర్నల్ ఎన్విరాన్మెంట్ అండ్ బిహేవియర్ లో చెట్లను చూస్తే ఒత్తిడి తగ్గడాన్ని గుర్తించినట్లు ఒక అధ్యయన ఫలితాలుగా ప్రచురించారు.

అర్ధరాత్రి వీచే చల్లని గాలిని ఏ ఏసి గాలితోనూ పోల్చలేము. ఇలా ఆరుబయట గడిపే సమయం చాలా మంచిదని మానసిక, శారీరక ఆరోగ్యాన్ని అందిస్తుందని పరిశోధనలు పునరుద్ఘాటిస–్తున్నాయి. అందుకే వేసవిలో ఒక వారం పాటు అలా ఊరెళ్లి ఆరుబయట పడుకోవడం బెటర్. లేదంటే క్యాంపింగ్ చేసుకోవచ్చు కూడాను.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్స్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్స్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-వైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-న్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com